క్లుప్తంగా

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



విద్యార్థులతో ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్

అంబర్‌పేట: విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. శనివారం డీడీ కాలనీలోని నారాయణ పాఠశాలలో జరిగిన విద్యార్థుల కేబినెట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువులతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కేబినెట్‌కు ఎంపికైన విద్యార్థులను ఏసీపీ అభినందించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లిరిన్‌బాబు, నారాయణ పాఠశాలల జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వర్‌రావు, ప్రిన్సిపల్ మౌనిస్టాలిన్, ఏఓ మల్లికార్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

సీఐ నరేష్‌కు సత్కారం



సత్కరిస్తున్న కందూరి కృష్ణ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: చిక్కడపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన పిడమర్తి నరేష్‌ను ఈస్ట్ సిటీ జ్యువలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు కందూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్‌జైన్, సభ్యులు బాలకృష్ణ, వికాస్, మురళీ, శ్రీనివాస్, హరీష్, గాంధీ, వరుణ్, కొండాప్రసాద్ తదితరులున్నారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి

ముషీరాబాద్: బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ పథకాలపై ఆ పార్టీ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. శనివారం రాంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. కేవలం ఎలక్షన్ల కోసమే బీజేపీ ఇందిరాపార్కు వద్ద డబుల్‌బెడ్రూం ఇళ్లపై ధర్నా చేపట్టిందని విమర్శించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి



రంగానగర్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పిలుపునిచ్చారు. శనివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని రంగానగర్‌లో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కోక రవీందర్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, ఆంజనేయులు, శివ, రాజేష్, రాముగౌడ్, విజయ్, చంద్రకాంత్, కిరణ్ తదితరులున్నారు.

21న చలో సెక్రటేరియట్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ జాతీయ అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్ దివ్యాంగులకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో (డీఎస్‌డీ) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. దివ్యాంగులకు నిరుద్యోగభృతి రూ.4 వేలు ఇవ్వాలని, స్వయం ఉపాధికోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం చేయాలని, దివ్యాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి అన్ని శాఖల్లో 4 శాతం రిజర్వేషన్‌తో ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్‌డీ నాయకులు భారతి, కే.వీ.గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను పరిరక్షించుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఏఐఎస్ఎఫ్ ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యను పరిరక్షించుకోవాలని ఓయూ విశ్రాంత జాయింట్ రిజిస్ట్రార్, ఏఐఎస్ఎఫ్ మాజీ నేత ఉప్పరి ఎల్లేష్ అన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట జరిగిన ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవానికి ఆయన హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్య ద్వారానే పేద కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ప్రభుత్వ నిర్వాహణలోనే పేద, మధ్య తరగతి వర్గాలకు ఉచిత విద్య లభిస్తుందని పేర్కొన్నారు. ఓయూలో అన్ని కోర్సులకు భారీగా పెంచిన ఫీజులను తగ్గించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యకు అధిక శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిసత్య, బాలరాజు, సాయిభగత్, సలీం, అమర్‌నాథ్, ప్రసాద్ పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన బీజేపీ శ్రేణులు



అంబర్‌పేట డివిజన్ నుంచి..



కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో..

కాచిగూడ: అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాకు కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. బీజేపీ నేతలు కన్నె రమేష్‌యాదవ్, ఎస్.రవియాదవ్, భీమ్‌రాజ్, ఓంప్రకాష్, మల్లికార్జున్, ప్రతిభ, రమాదేవి, ఆర్.సంతోష్, ఎస్ఎస్ రాము, శిరసాగర్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి తదితరులు

అంబర్‌పేట్‌లో..

అంబర్‌పేట: డబుల్‌బెడ్రూం ఇళ్ల కోసం బీజేపీ తలపెట్టిన మహాధర్నాకు ఆ పార్టీ నేతలు భారీ ఎత్తున తరలివెళ్లారు. శనివారం అంబర్‌పేట నియోజకవర్గం నుంచి ర్యాలీగా కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ నుంచి కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరాపార్కుకు వెళ్లారు. అంబర్‌పేట డివిజన్ నుంచి డివిజన్ అధ్యక్షుడు నాగభూషణంచారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్దఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

ప్రధానికి పాలాభిషేకం..

కాచిగూడ: శ్రీ సంత్ రవిదాస్ మహారాజ్ ఆలయ నిర్మాణం కోసం ప్రధాని నరేంద్రమోదీ రూ.100 కోట్లు మంజూరు చేయడంపై బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎస్సీ మోర్చా ప్రతినిధి మానేకర్‌చంద్రు బాబా హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ మోర్చా ప్రతినిధులు శనివారం నరేంద్ర మోదీకి పాలాభిషేకం చేశారు. ఎన్.ప్రేమ్‌రాజ్, విద్యానాథ్, ఆదర్శ్, ఎస్.వీణా, ఎం.జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నేతలు

మౌలిక వసతుల కల్పనకు కృషి



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్

అంబర్‌పేట: రోడ్ల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. శనివారం అంబర్‌పేట డివిజన్ రఘునాథ్‌నగర్‌లో రూ.18 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బస్తీలు, కాలనీల్లో భవిష్యత్తులో రోడ్ల సమస్య తలెత్తకుండా భారీ ఎత్తున నిధులు ఖర్చుచేసి నిర్మిస్తున్నామన్నారు. రోడ్లతో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు.

పవర్‌బోరు ఏర్పాటు..

ఆకాష్‌నగర్‌లో ప్రజల నీటి అవసరాల కోసం ఎమ్మెల్యే పవర్‌బోరు వేయించారు. పైప్‌లైన్ వ్యవస్థతో పాటు మున్సిపల్ కాలనీలో బోరుకు మరమ్మతులు చేయించారు. జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక బీఆర్ఎస్ నేతలు, సిద్ధార్థముదిరాజ్, ప్రవీణ్ పాటిల్, జాఫర్, అథిక్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న మల్కు మహేందర్‌బాబు తదితరులు

చిక్కడపల్లి: గంగ తెప్పోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు గంగ తెప్పోత్సవ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మల్కు మహేందర్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహేందర్ బాబు మాట్లాడుతూ.. ఖైరతాబాద్ నుంచి గంగమాత తెప్పోత్సవం, ఊరేగింపు హుస్సేన్‌సాగర్ వరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను గడప శ్రీహరి, మంగళపల్లి శంకర్, దేశబోయిన రఘు, ధన్‌రాజ్, గాలి సత్యనారాయణ, రాజు, సహాయ కార్యదర్శి గుండు జగదీష్‌బాబు కలిసి ఆవిష్కరించారు. కమిటీ నాయకులు పూస నర్సింహ, లింగం, బాబురావు, సురేష్‌కుమార్, నర్సింగ్‌రావు, అనిష్ తదితరులున్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

కాచిగూడ: మరో స్వాతంత్య్ర పోరాటానికి నేటి విద్యార్థులు సిద్ధం కావాలని, సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ మాజీ అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం హిమాయత్‌నగర్‌లో జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం 'చదువుతూ పోరాడు.. చదువుకై పోరాడు' అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరాయి పాలనకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్య్రం కోసం పోరాడి సాధించుకున్న స్వాతంత్య్ర ఫలాలు నేటి పాలకుల విధానాల వల్ల కార్పొరేట్ వ్యక్తులకు అందుతున్నాయన్నారు. చైతన్యయాదవ్, గ్యారా నరేష్, శ్రీకాంత్, అనిల్, సునిల్, కల్యాణ్, వినీత్‌గౌడ్, హరికృష్ణ, నజీర్, దీపక్, పవన్, మహేందర్, సుశాంత్, సాయిగౌడ్, సందీప్ తదితరులున్నారు.



ర్యాలీలో పాల్గొన్న వలీ ఉల్లా ఖాద్రీ

అభ్యుదయ శక్తులు ఏకం కావాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అభ్యుదయ శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అజీజ్‌పాషా అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి 88 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్‌లో పనిచేసి మరణించిన అమరులు, ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో నెలకొన్న ప్రజావ్యతిరేక పరిస్థితులు, ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టేందుకు కమ్యూనిస్టు భావజాలాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గత స్మృతులను నెమరువేసుకుని ప్రస్తుత పరిస్థితులు, ఉద్యమాలు, పూర్వనాయకులుగా వామపక్ష భావజాలాన్ని పెంపొందించే దిశగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో పనిచేసిన అనుభవం ఉండి వివిధ రంగాల్లో స్థిరపడిన నాయకులంతా దేశ భవిష్యత్తు, కమ్యూనిస్టు నిర్మాణానికి కావాల్సిన శక్తిని నింపాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, బాలమల్లేష్, ఏఐఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి శ్రీనివాస్‌నాయుడు, ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సుధాకర్, సినీ డైరెక్టర్ బాబ్జీ, మాజీ నాయకులు బొమ్మగాని ప్రభాకర్, డాక్టర్ తిప్పర్తి యాదయ్య, అన్వర్‌పాషా, బాలకృష్ణ, ఆదిరెడ్డి, కే.వీ.ఎల్, పల్లా దేవేందర్‌రెడ్డి, సృజన, స్టాలిన్ తదితరులున్నారు.



సమ్మేళనంలో మాట్లాడుతున్న అజీజ్‌పాషా తదితరులు

బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలి



మల్లిఖార్జున ఖర్గేను కలిసిన రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్‌పటేల్

కాచిగూడ: వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ తంగెళ్లపల్లి రాజ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను కలిసి బీసీల సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశామన్నారు. శనివారం నారాయణగూడలో ఆయన మాట్లాడుతూ.. జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలను గుర్తించి వారికి సీట్లు కేటాయిస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బీసీల మద్దతుతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీలను గుర్తించి సీట్లు కేటాయించిన పార్టీలకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల మద్దతు ఉంటుందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో జాతీయస్థాయిలో పలు రాజకీయ పార్టీల అధినేతలు, కేంద్రమంత్రులను కలిసి బీసీల సమస్యలపై చర్చించినట్లు పేర్కొన్నారు.

శుక్ల యజుర్వేద ఘన పారాయణం

కాచిగూడ: అనిరుధ్ కులకర్ణి ఆధ్వర్యంలో కాచిగూడ తుల్జాభవన్‌లో యజుర్వేద ఘన పారాయణం ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ ముఖ్యఅతిథిగా హాజరై అనిరుధ్‌ను ఆశీర్వదించారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు కె.గీతామూర్తి అతిథులకు స్వాగతం పలికారు.

ఓపెన్‌జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ముషీరాబాద్: ప్రజలు తమ సంపూర్ణ ఆరోగ్యం కోసం జీహెచ్ఎంసీ పార్కుల్లో ఏర్పాటు చేస్తున్న ఓపెన్‌జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. శనివారం ముషీరాబాద్ డివిజన్‌లోని భారత్ సేవాసమాజ్ వీధిలో తాగునీటి ఇబ్బందులపై అయన ఆరా తీశారు. జీహెచ్ఎంసీ ముషీరాబాద్ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్ సేవాసమాజ్ వీధిలో ఇప్పటికే తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను చేపట్టామని పక్క వీధిలో సైతం పైపులైన్లు తుప్పుపట్టినందున వాటిని కూడా తొలగించి, కొత్తవాటిని ఏర్పాటు చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ముషీరాబాద్ జీహెచ్ఎంసీ పార్కులో ఓపెన్‌జిమ్‌లను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఠా జైసింహ, శ్రీధర్‌చారి, శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, నర్సింగ్‌ప్రసాద్, ఆకుల అరుణ్, శ్రీధర్‌రెడ్డి, పరశురాం యాదవ్, శ్రీకాంత్‌యాదవ్ తదితరులున్నారు.



ఎస్.ఆర్. రంగనాథన్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ప్రసన్నరామ్మూర్తి, పద్మజ

చిక్కడపల్లి: డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ గ్రంథాలయ ఉద్యమ పితామహుడని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి అన్నారు. రంగనాథన్ జయంతి సందర్భంగా శనివారం చిక్కడపల్లిలోని సిటీసెంట్రల్ లైబ్రరీలోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసన్నరామ్మూర్తి మాట్లాడుతూ.. గ్రంథాలయ ఉద్యమంలో అనేక మంది పాలుపంచుకున్నారన్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగులు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రంథపాలకుల కృషివల్ల గ్రంథాలయాలు గొప్పగా ప్రజలకు సేవలు అందిస్తున్నాయన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరు పద్మజ, గ్రేడ్-1 గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ సిబ్బంది, పోటీ పరీక్షల అభ్యర్థులున్నారు.

రూ. 27.60 లక్షలతో కొత్త సివరేజ్ పైపులైన్లు

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ శాస్త్రీనగర్‌లో ప్రస్తుతం ఉన్న 150 ఎంఎం సివరేజ్ పైపులైన్ స్థానంలో 200ఎంఎం సివరేజ్ పైపులైన్ల కోసం రూ.27.60 లక్షలు మంజూరయ్యాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ అన్నారు. శనివారం డివిజన్ అధ్యక్షుడు రావుల పాటి మోజెస్‌తో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. డేవిడ్, శ్రావణ్, ప్రవీణ, నవీన్, సునీల్, గోపి తదితరులున్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దైవజ్ఞశర్మ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రజా శ్రేయస్సు కోసం స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు ఎంతో అభినందనయమని సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ అన్నారు. సహృదయ చారిటబుల్‌ట్రస్ట్, సోషల్ ఆర్గనైజేషన్ ఆవిర్భావ కార్యక్రమాన్ని శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సంస్థ నిర్వహకులకు అభినందించారు. ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు ఎ.కనకదుర్గ మాట్లాడుతూ.. తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్యశిబిరాలు, పేదలకు అన్ని విధాలసాయం, పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. పేద కళాకారులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సంస్థ ఉపాధ్యక్షుడు సినాయి కిరణ్‌నిధి, ప్రధాన కార్యదర్శి శ్రీపాద విశ్వకర్మ, సంయుక్త కార్యదర్శి రామ సుబ్బారావు, కోశాధికారి లక్ష్మి, సలహాదారులు సురేష్, లీగల్ అడ్వైజర్ వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు స్పెషల్ డ్రైవ్



దరఖాస్తులను అందజేస్తున్న మాజీ మంత్రి కృష్ణాయాదవ్

నల్లకుంట: ఓటు నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం ఇచ్చిందని, 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ నేత కృష్ణ యాదవ్ సూచించారు. శనివారం నల్లకుంట డివిజన్ శివానంద్‌నగర్‌లో ఎలక్షన్ కమిషన్, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటర్ నమోదు స్పెషల్ డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారికి దరఖాస్తు ఫారాలు అందజేసిన ఆయన ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రతినిధి సునిల్, యాదగిరిగౌడ్, దడిగ జగన్, జీహెచ్ఎంసీ అధికారులు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

బీసీ సంఘం జాతీయ కార్యదర్శి నియామకం

కాచిగూడ: బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా కల్లెపల్లి సుందరయ్యను నియమించారు. శనివారం జాతీయ బీసీసంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య నియామకపత్రాన్ని ఆయనకు అందజేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో కలిసి సుందరయ్య మాట్లాడుతూ.. ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీల సంక్షేమం, అభివృద్ధికి దేశవ్యాప్తంగా జరిగే అన్ని పోరాటాల్లో పాల్గొని విజయవంతం చేసేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. వేముల రామకృష్ణ, కోట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

పద్మశాలీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయాలి



మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గుజ్జ సత్యం

కాచిగూడ: పద్మశాలీల అభివృద్ధికి వేయికోట్లతో పద్మశాలీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశానన్నారు. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో 400లకు పైగా చేనేత సహకార సంఘాలు ఉండగా.. నేడు కేవలం 160 నుంచి 170 వరకు మాత్రమే కొనసాగుతున్నాయన్నారు. అన్ని రంగాల్లో పద్మశాలీల అభివృద్ధికి రూ.200 కోట్ల గ్రాంటును నైపుణ్యశిక్షణకు అందజేయాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ సాధనకు నైపుణ్యాల శిక్షణ అందజేయాలన్నారు. రాజకీయ నైపుణ్యాల శిక్షణ, రాజ్యాంగం పట్ల సాధికారత, లీడర్‌షిప్, వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇప్పించాలన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాజకీయ యుద్ధబేరీ..

చిక్కడపల్లి: రాజ్యాధికార సాధనకు కోరుట్లలో నేడు నిర్వహించే పద్మశాలి రాజకీయ యుద్ధబేరి పద్మశాలీ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని చేనేత వర్గాల చైతన్యవేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కాదేవదాసు పిలుపునిచ్చారు. శనివారం చిక్కడపల్లిలో ఆయన చలో కోరుట్ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆత్మగౌరవ సభకు పెద్ద సంఖ్యలో పద్మశాలీలు హాజరుకావాలన్నారు.